


www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 22, నవంబర్ 2025 | పేజీలు:4


## నా గెలుపు కోసం మీ శ్రమ

# మరువలేనిది ఝాన్సమ్మ

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ నూతన ఎంఎల్ఎ నవీన్ యాదవ్



హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 21:

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి వల్లాల నవీన్ యాదవ్ నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా బంజారాహిల్స్ ఝాన్సీరెడ్డి నివాసంలో ఝాన్సీరెడ్డిని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి ఝాన్సీరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో..





## వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా

# సునీత

- బదిలీపై వెళ్లిన ఎస్పీ రావుల గిరిధర్

2

## రహదారుల విస్తరణకు గ్రహణం వీడేదెప్పుడు?

- విస్తరణ ప్రకటనలు ఉత్తుత్తివేనా?
- రెండేళ్లు గడిచినా విస్తరణకు పడని అడుగులు
- విస్తరణ జరిగిన చోట పెరుగుతున్న ఆక్రమణలు




వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-నవంబర్ 21:

వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్ల విస్తరణ ప్రకటనలకే పరిమితమవుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా శివారు ప్రాంతాల్లో పనులు చేపట్టడం మినహా ప్రధాన రహదారుల్లో, అత్యవసరమైన చోట విస్తరణపై కదలిక లేకుండా పోయింది. ఎమ్మెల్యే మేఘారెడ్డి విస్తరణ బాధితులతో ప్రత్యేకంగా చర్చించడంతో మిగతా 2లో..







# నా గెలుపు కోసం..

## మీ శ్రమ మరువలేనిది ఝాన్సమ్మ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో అమ్మ ఝాన్సీరెడ్డి మరియు చెల్లెమ్మ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నా గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారని, వారి శ్రమ మర్చిపోలేనిదని నవీన్ యాదవ్ గుర్తు చేసుకున్నారు. అలాగే.. ఝాన్సీరెడ్డి  సూచనలు.. సలహాలకు.. కృతజ్ఞతలు తెలుపుతూ.. జూబ్లీహిల్స్ ప్రజల సమస్యలను తీర్చడానికి మరియు ప్రాంత అభివృద్ధికి, ముఖ్యంగా బస్తి పేద ప్రజలకు అండగా ఉండడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామీణ రహదారులకు మహర్దశ

పెద్దమందడి, (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 21:

పెద్దమందడి మండలంలోని పలు గ్రామీణ రహదారులకు మహర్దశ చేకూరనుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. రూ.5కోట్ల రూపాయలతో పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామం నుంచి అల్వాల గ్రామం వరకు, రూ.5కోట్లతో గట్ల కానాపురం నుంచి అల్వాల క్రాస్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం పనులకు, రూ.5కోట్లతో అమ్మపల్లి నుంచి అల్వాల గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామానికి పక్కా రోడ్ల నిర్మాణం జరుగుతుందని దీంతో గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా సునీత

- బదిలీపై వెళ్లిన ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) నవంబర్ 21:

వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా డి.సునీత నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన రావుల గిరిధర్ హైదరాబాద్‌లోని నార్కోటిక్స్ విభాగానికి బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐపీఎస్‌ల సాధారణ బదిలీలలో భాగంగా జరిగిన బదిలీలలో రావుల గిరిధర్ అనతి కాలంలోనే బదిలీ కావడం తీవ్ర నిర్వేదానికి గురిచేసింది. ఏడాదిన్నర కాల వ్యవధిలో జిల్లా పోలీసు శాఖను ఎంతో పటిష్టవంతంగా తీర్చి దిద్దిన ఆయనకు బదిలీ కావడం జీర్ణించుకోలేకపోతున్నామని కొందరు పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, యువత తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. డిజిపి కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న ఎస్పీ సునీత వనపర్తికి రానుండడంతో పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.





# రోడ్ల విస్తరణకు గ్రహణం వీడేదెప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

పాటుగా కలెక్టర్ నేతృత్వంలోనూ బాధితులతో చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే కలెక్టర్ ఆదర్శ్ సురభి విస్తరణలో భాగమయ్యే ఆయా శాఖల అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి రోడ్ల విస్తరణలో వేగం పెంచాలని త్వరలోనే పనులు పూర్తి చేయాలని అనేక సందర్భాల్లో ఆదేశాలు జారీ చేసిన ఆచరణలో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ అధికారులు హడావిడి చేసి అప్పుడిప్పుడు అంటూ చేసిన ప్రకటనలకు కాలం చెల్లినట్లు కనిపిస్తోంది. బస్టాండ్ రోడ్డు, పానగల్ రోడ్డు, గాంధీ చౌక్ మూలమలుపు వద్ద మిగిలిపోయిన రోడ్ల విస్తరణ పనుల్లో ఇసుమంత కదలిక కూడా కనిపించడం లేదు.

### అసలు సమస్యేంటో..

వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణ జరగకపోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నిధుల సమస్యనా.. సమన్వయ లోపమా.. సాధ్యపడదనే నిర్లక్ష్యమా.. సంపూర్ణంగా చేయలేమనే ఆలోచననా అసలు విషయం ఏంటో తెలియదు గాని రెండేళ్లకు పైగా విస్తరణపై ప్రసార మాధ్యమాల్లో, బహిరంగ సమావేశాలు, తరచూ సమీక్షలు చేస్తూ ప్రకటనలు ప్రకటించడం తప్పితే విస్తరణ ప్రయోజనం కనిపించడం లేదు. ఏటికేడు ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతుంటే మూడేళ్ల క్రిందట పూర్తయిన విస్తరణ మార్గాల్లో కూడా రోడ్లు ఆక్రమణలకు గురై  తుది రూపుకు రాకపోవడం విస్తరణపై నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా కనపడుతోంది. రోడ్ల విస్తరణ పూర్తిగా జరిగి వాడుకలో ఉన్న మార్గాల్లో ఆక్రమణలు జరుగుతున్నా అడ్డు చెప్పేవారు లేకపోవడంతో విస్తరించిన రహదారులు సైతం కుదించుకుపోయే పరిస్థితి ఏర్పడుతోందని పట్టణ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు రోడ్ల విస్తరణ పై ఓ అవగాహనకు వచ్చి ముందడుగు వేస్తేనే విస్తరణ పై ప్రజల్లో విశ్వాసం పెరిగే అవకాశం ఉంటుంది. లేదంటే విస్తరణ ప్రకటనలకే పరిమితం అనే చర్చకు అధికారులు, ప్రజా ప్రతినిధులే ఊతమిచ్చినట్లు ప్రజలు చర్చించే అవకాశం లేకపోలేదు.



# బీసీల రణభేరిని విజయవంతం చేయండి




**-వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చాలనే డిమాండుతో...బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ డాక్టర్ యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 23న పాలమూరు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న "బీసీల రణభేరి" బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో స్థానిక నాయకులతో కలిసి రణభేరి బహిరంగసభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బిల్లును వచ్చే శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి రాజ్యాంగ రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలన్నారు. బీసీల సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం అని, ఇది బీసీలను రాజకీయంగా వెనక్కి నెట్టే కుట్ర అని మండిపడ్డారు. నామినేటెడ్ పదవులను జనాభా ప్రాతిపదికన బీసీలకు కేటాయించాలని, పాలమూరు జిల్లాకు పండుగ సాయన్న పేరును పెట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. వేలాది మందితో రణభేరి మోగించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మన న్యాయమైన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వివి గౌడ్, అంజన్న యాదవ్,ధర్మేంద్ర సాగర్, బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, ఆస్కని రమేష్, చెలిమిల్ల రామన్ గౌడ్, నరేందర్ సాగర్, రమేష్ గౌడ్ .రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలో భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం

వేములపల్లి నవంబర్21(ఫోకస్ న్యూస్)
దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం మొల్కపట్నం1,2 అంగన్వాడి సెంటర్ లో సిడిపిఓ ఆదేశానుసారం బేటి బచావో బేటి పడావోకార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు కిశోర బాలబాలికల తల్లులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు బాల్య వివాహం చేస్తే అబ్బాయి తల్లిదండ్రులకు,అమ్మాయి తల్లిదండ్రులకు శిక్షలు జరిమానాలు గురించి తెలియజేయడం జరిగింది. మరియు పిల్లల అక్రమ దత్తత,శిశువిక్రయాలు, భ్రూణహత్యలవల్ల కలిగే శిక్షలు వాటి గురించి వారికి తెలియజేయడం జరిగింది. పోషకాహారం గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సూపర్వైజర్ పరిమి రజిని, అంగన్వాడీ టీచర్స్ రజిత,యాదమ్మ, ఆయా ప్రేమలత పాల్గొన్నారు.

## అక్రమదత్తత, బాల్య వివాహలపై అవగాహనా కార్యక్రమం

మాడుగులపల్లి నవంబర్21(ఫోకస్ న్యూస్)



దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల మాడుగులపల్లి మండలం అండ్ సెక్టార్ ఇందుగల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పీబీపీబీ ప్రోగ్రాం,యాంటీ డ్రగ్స్ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు,మానవ అక్రమ రవాణా,అక్రమ దత్తత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి. అంగన్వాడీ టీచర్స్ నాగమణి సునంద మరియు,బాల బాలికలు ఉపాధ్యాయులు పాల్గొనడం చేయడం జరిగింది



## ఎమ్మెల్యే మేఘూరెడ్డి స్వగ్రామంలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:
వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి స్వగ్రామమైన పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల నిర్మాణంతో గ్రామాలలో పరిపాలన వ్యవస్థ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని గ్రామ పరిపాలన బాగున్నప్పుడే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



**-ఎమ్మెల్యే మేఘూరెడ్డి**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:
మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని మహిళలకు సారే ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రతి మహిళకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండలంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 15 మండలాలు ఉండగా మొదటగా తన స్వంత మండలం పెద్దమందడి లో ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని గ్రామీణ మహిళా సంఘాల సభ్యులకు 89 వేల పైచిలుకు చీరలు వచ్చాయని, మున్సిపాలిటీలకు మరో 40 వేల చీరలు వస్తాయని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రతి ఒక మహిళకు ఉచిత చీర ఇవ్వడం చాలా సంతోషం కలిగిస్తుందన్నారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకు రుణాలు మహిళా సంఘం సభ్యులు చాలా చక్కగా బాధ్యతతో తిరిగి చెల్లిస్తారని, అందుకే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయి ఇళ్లు కట్టుకోడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి మహిళా సంఘం ద్వారా బ్యాంకు రుణం ఇప్పించడం జరుగుతుందని చెప్పారు.

**జగత్ పల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే,కలెక్టర్**

జగత్ పల్లి గ్రామ పంచాయతీలో జాతీయ ఉపాధి హామీ నిధులు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శాసన సభ్యులు , జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా రాజనగరం నుండి పెద్దమందడి వరకు రూ. 40 కోట్ల వ్యయంతో మంజూరు చేసిన రెండు వరుసల రోడ్డుకు శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ తో కలిసి భూమి పూజ చేశారు. రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సాధ్యమైనంత త్వరగా రోడ్డు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు.
ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, తహసిల్దార్ పాండు, ఎంపీడీవో పరిణత, జిల్లా మహిళా సమాఖ్య చైర్మన్ స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు యాదవ్, మాజీ జెడ్పిటి సి వెంకటస్వామి, ఐ. సత్యారెడ్డి, రఘు ప్రసాద్, ఎపియం సక్రూ నాయక్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**-నాయినిపల్లి మైసమ్మ దేవతను దర్శించుకున్న రమేష్ గౌడ్, ఆయన మిత్ర బృందం**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
ఖిల్లా గణపురం మండల మాజీ జెడ్పిటిసి కాటమోని రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయినిపల్లి మైసమ్మ దేవతను రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులతోపాటు ఆయన మిత్ర బృందం సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో కేక్ కోసి రమేష్ గౌడ్ కు ఆయన మిత్ర బృందం సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, మైసమ్మ దేవత ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస యాదవ్, శ్రీహరి రాజు, బ్రహ్మం చారి, యాపర్ల రామ్ రెడ్డి, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, మధుసూదన్ గౌడ్, యుగంధర్ రెడ్డి, నందు, కార్తీక్, మునీర్, డీలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మందిర పునః నిర్మాణంలో భాగస్వామ్యం ఉండటం సంతోషకరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్
నవంబర్ 21

సదాశివపేట పట్టణంలోని 8వ వార్డ్ హనుమాన్ నగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి మందిరం పునః నిర్మాణం భాగస్వామ్యం ఉండాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్(చిరు) చిరంజీవి 1,11,111 (ఒక లక్ష పదకొండు వేల ఒకవంద పదకొండు) రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ శ్రీ వీరాంజనేయ స్వామి మందిర పునర్నిర్మాణం లో భాగంగా తన వంతు సహకారం అందించడం తనకు సంతోషకరంగా ఉందన్నారు. ఆ భగవంతుడి దయవల్ల సకాలంలో వర్షాలు కురిసే పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని కోరుకుంటునన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, ఈశ్వర మార్కండేయ మందిర కమిటీ చైర్మన్ వెంకన్నబాబు,లడ్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజుగం దత్తు,శరత్ చంద్ర, బిట్ల ప్రేమ్ కుమార్, ముగిటి భరత్ అలయ కమిటీ సభ్యులు శివకొటి, పవన్ బజజ్,సంగమేశ్వర్తదితరులు పాల్గొనడం జరిగింది.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెంట్ విద్యార్థుల ప్రభంజనం

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్
నవంబర్ 21



సదాశిపేట మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ స్థానిక తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ నందు శుక్రవారం జరిగింది. సదాశిపేట పట్టణ మరియు మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్న ఈ చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సెంట్ విద్యార్థులు రోహన్ రెడ్డి, తహేర యూసుఫ్ , ఖాజా మొయినుద్దీన్ లు మండల ప్రథమ స్థానంలో నిలిచారు.
మండల ప్రథమ స్థాయి విజేతలకు సదాశివపేట మండల విద్యాధికారి శ్రీ ఎన్. శంకర్ ప్రశంస పత్రం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రీతి మేడం మాట్లాడుతూ. మూఢనమ్మకాలపై జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థాయి విజేతలుగా గెలుపొందడం సంతోషకరమని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బాలయ్య సార్, స్కూల్ ప్రిన్సిపాల్ ప్రీతి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సాయి కిరణ్ సార్ పాల్గొన్నారు
ఫోటో రైట్ అప్. చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సెంట్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న మండల విద్యాధికారి శంకర్.

# దేశభక్తికి ప్రతీక వందేమాతరం గీతం 150 ఏళ్ల ఉత్సవాలు

### రాయపర్తిలో మార్మోగిన 'వందేమాతరం' నినాదం: విద్యార్థులతో మానవహారం!

### బంకించంద్ర ఛటర్జీ గీతం 'వందేమాతరం' 150 ఏళ్ల పురస్కారం: త్యాగధనులకు ఘన నివాళి

### స్వాతంత్ర్య సంగ్రామ రణనినాదం 150 వసంతాలు: రాయపర్తి ప్రజల సామూహిక గీతాలాపన

రాయపర్తి నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్నవంబర్ 21



దేశ స్వాతంత్ర్య సంగ్రామానికి రణ నినాదంగా, కోట్లాది మంది దేశభక్తులకు తారకమంత్రంగా పనిచేసిన 'వందేమాతరం' గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, రాయపర్తి మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం, స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించి, ప్రజలతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం ప్రజలందరిలో దేశభక్తిని ఉప్పొంగేలా చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ, వందేమాతరం స్ఫూర్తిని కొనియాడారు. "బంకిం చంద్ర ఛటర్జీ చేతిలో పురుడు పోసుకున్న వందేమాతరం గీతం లక్షలాదిమంది దేశభక్తులకు తారక మంత్రంలా పనిచేసి, స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ముందుండి పోరాడేందుకు స్ఫూర్తిగా నిలిచింది," అని ఆయన పేర్కొన్నారు భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని, భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం పోరాడి,
అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్యాగం చేయడానికి ఈ గేయమే ప్రేరణ కల్పించిందని తెలిపారు వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు అందరిలో దేశభక్తిని మరోసారి పురిగొల్పే విధంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ దేశంలో నివసిస్తున్న ప్రతి పౌరుడు తమ స్ఫూర్తి గీతం, జాతీయ గీతం అయిన వందేమాతరంను తప్పకుండా ఆలపించి,
స్వాతంత్ర్య సంగ్రామంలో బలిదానాలు చేసుకున్న అమరవీరులకు నివాళులు అర్పించాలని పల్లె కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవణ్, బీజేవైఎం జిల్లా నాయకులు పెండ్యాల గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అనిల్, మండలం ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు, మండల కార్యదర్శి కొంగ అశోక్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గారె అశోక్, ఎస్టీ మోర్చా మండల నాయకులు సోడియా సురేష్ నాయక్, బీజేవైఎం మండల కార్యదర్శి జక్కుల సందీప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# యతి రాజారావు పార్కులో సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 21



డివిజన్ కేంద్రంలో ఉన్న యతి రాజారావు పార్కులో సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కు యతిరాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్,కార్యదర్శి ఏక్కటి నాగిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్కులోనీ జిమ్ము పరికరాల మ-రమ్మతు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వింజమూరి సుధాకర్, నాయకులు కిన్నెర యాకయ్య, బొలగాని మహేష్,పెరుమాండ్ల రవి గౌడ్,రాములు, కావటి మంగమ్మ, బోడ బాలాజీ, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి, రాయిశెట్టి వెంకన్న, సోమ రాములు, మోడ%శీ% సోమ నరసయ్య, తాళ్లపల్లి బిక్షపతి, నరెడ్ల రాము తదితరులు పాల్గొన్నారు.



## విలేకర్పై తప్పుడు ఆరోపణలు

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు
నవంబర్ 21

తొర్రూరు పట్టణ కేంద్రంలో ముగ్గురు అన్నదమ్ముల మధ్య జరిగిన పంచాయతీ వ్యవహారంలో తాను ఎలాంటి జోక్యం చేసుకోలేదని, తనపై 5,000 అడిగాడనే తప్పుడు ఆరోపణలు పూర్తిగా అసత్యమని పేర్కొంటూ రిపోర్టర్ వి,మహేష్ అధికారికంగా ఫిర్యాదు చేసిన ఘటన చోటుచేసుకుంది. మంగళపల్లి ప్రసాద్ యాకాంత లు విలేకర్పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలలో అవమాన పరుస్తూ విలేఖరి పేరును దుర్వినియోగం చేస్తున్నాడని భావించి, సంబంధిత ఆధారాలతో తొర్రూరు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించినట్లు మహేష్ తెలిపారు. విలేకర్లను లక్ష్యం గా చేసుకుని ఇలా తప్పుడు ఆరోపణలు చేయడం తీవ్రంగా తప్పు అని, నిజాలు బయటకు రావడానికి పోలీస్ వ్యవస్థ సరైన దర్యాప్తు చేయాలని మహేష్ డిమాండ్ చేశారు. పత్రికారంగం ప్రజల కోసం పనిచేసే రంగమని, విలేకర్లపై ఇలా అవాస్తవ ఆరోపణలు చేయడం పత్రికార అభ్యున్నతికి ముప్పు అని స్థానిక పాత్రికేయ సంఘాలు ఐక్యంగా స్పందిస్తున్నాయి. పోలీసులు ఈ ఫిర్యాదును నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

## ఘనంగా ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు

నాచారం, నవంబర్ 21(నేటి ఫోకస్ న్యూస్):

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సేవాలాల్ ఉత్సాహ కమిటీ నెంబరు ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాచారంలోని పలు ఆలయాల్లో ఆయన జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయన పేరు మీద ప్రత్యేక అర్చనలు, పూజలు చేసి ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్ కి ఆశీర్వాదాలు అందించారు. పది కాలాలపాటు ఆయుషు, ఆరోగ్యా, అష్ట ఐశ్వర్యాలతో సుఖంగా ఉండాలని వేద పండితులు ఆశీర్వదించారు. ఇస్లావత్



శ్రీనివాస్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా కొంతమంది పేద ప్రజలకు, ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

# విద్యార్థి దశ నుండే ప్రతిభను రూపొందించుకోవాలి

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 21**

పిల్లలు విద్యార్థి దశ నుండే ప్రతిభను రూపొందించుకోవాలి అని ప్రముఖ వైద్యులు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేందర్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య లు అన్నారు. శుక్రవారం జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ ప్రభుత్వ,రెసిడెన్షియల్ మరియు ప్రైవేట్ పాఠశాల నుండి 21 టీంలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జెవివి మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య సమన్వయంతో ప్రశ్నాపత్రాలను మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య ఆవిష్కరించారు. పాఠశాల హెచ్ఎం జెల్లా లక్ష్మీనారాయణ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ లు విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని, ప్రతి ఒక్కరు చెకుముకి రాయి లాగా తారాజువ్వలను వెదజల్లి చీకటిని, అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం వైపు అడుగులు వేయాలని కోరారు.

ప్రభుత్వ విభాగంలో తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో కేజీబీవీ, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో టీఎస్ఎంఎస్ గుర్తురు మోడల్ స్కూల్,ద్వితీయ స్థానంలో



జడ్పీహెచ్ఎస్ మాటేడు విద్యార్థులు,రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ స్థానంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాల, ద్వితీయ స్థానంలో ఎంజెపి పాఠశాల విద్యార్థులు, ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్,ద్వితీయ స్థానంలో శ్రీనలంద హై స్కూల్ విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ప్రథమ స్థానంలో గెలిచిన టీమ్ లు ఈనెల 28న జిల్లా స్థాయిలో మహబూబాబాద్ లో జరిగే చెకుముకి పోటీలలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హరిపిరాల గెజిటెడ్ హెచ్ఎం వెంకటేశ్వరరావు, తొర్రూరు పాఠశాల ,ఇన్చార్జి హెచ్ఎం బ్రహ్మానంద రెడ్డి,జెవివి జిల్లా ఉపాధ్యక్షులు కొండం వసుందర్, మండల ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్, చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం, శ్రీధర్ రెడ్డి,కోశాధికారి ఎద్దు వెంకన్న, జెవివి బాధ్యులు జ్యోతి, రేణుకా దేవి, లింగమూర్తి బ్రహ్మానందరెడ్డి, సుధకారాచారీ , ప్రేమలత,ఓంప్రకాష్,కిశోర్, మధు,లింగన్న,వెంకన్న, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# డిపో డీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన రీజియన్ బీసీ నేత వేణు

**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 21**

ఆర్టీసీ డిపో మేనేజర్ వెన్నెల పద్మావతిని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గొలనకొండ వేణు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నిరంతరం సంస్థ ఉన్నతి కోసం పాటుపడుతున్న ఆర్టీసీ బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన డీఎంతో చర్చించారు. న్యాయపరంగా సమస్యలను పరిష్కరించవలసిందిగా ఈ సందర్భంగా వేణు ఆమెను కోరారు. విధి నిర్వహణలో భాగంగా ఉద్యోగులకు ఎదురవుతున్న కష్టాలను కూడా సానుకూలంగా పరిగణంలోకి తీసుకొని పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమస్యల సాధన కోసం కృషి చేస్తానని, డీఎం సానుకూలంగా స్పందించారు.



# సుధీర్ కుమార్ కు డాక్టరేట్ ప్రదానం

### చేనేత రంగంపై విశ్లేషణతో డాక్టరేట్ పట్టా
### ప్రొఫెసర్ జాడి నరసింహారావు పర్యవేక్షణలో
### విజయవంతమైన పరిశోధన

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 21**

మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన బొచ్చుల సుధీర్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా సత్కరించారు. అర్థశాస్త్ర శాస్త్రంలో ప్రొఫెసర్ జాడి నరసింహారావు పర్యవేక్షణలో “తెలంగాణలో చేనేత పరిశ పరిశ్రమ సామాజిక–ఆర్థిక విశ్లేషణ” అనే శోధన తాత్త్వికంగా, ప్రాయోగికంగా ముందుకు తీసుకెళ్లగా, అది పూర్తిగా పరిశోధనా కమిటీ ఆమోదం పొందుతూ పీహెచ్డీ ప్రదానం చేయబడింది.

సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఘనతకు తన తల్లిదండ్రులు రత్నమ్మ–చంద్రయ్య వారి అసర్తకమైన కృషి, బీభదలమైన త్యాగం ముఖ్య కారణమన్నారు. అలాగే తనకు విద్య నేర్పిన గురువుల కన్న టీచర్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. భారత సంస్కృతి, సమాజ నిర్మాణంపై గట్టి విశ్వాసం కలిగించిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ నుండి అందిన ప్రేరణ తనకు ప్రతి విషయంలో మార్గదర్శకంగా వ్యవహరించిందని ఆయన పేర్కొన్నారు.

సుధీర్ పీహెచ్డీ పరిశోధనలో తెలంగాణలోని చేనేత రంగం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యలను విశ్లేషించి, ప్రదేశీయ పనివారిలోని జీవనోపాధి, ఆదాయ నిర్మాణం, మార్కెట్ కనెక్షన్లు, సప్లై చైన్స్, ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు సంక్షేమ నయ సంస్కరణలపై గుండెపోటుతో పరిశీలనలు చేశారు. గ్రామీణ స్థాయిలో, తల్లి%–%భార్యలతో, చేనేత కార్మికులతో మరియు యాజమాన్యులతో చేసిన ఇంటర్వ్యూలు, ఫీల్డ్ డేటా సేకరణ ఆయన తాత్కాలిక నిర్దేశాలకు బలమైన ఆధారం అయ్యాయి. సుదీర్ఘ విశ్లేషణల ద్వారా సంబంధిత విధానాలకు ఉపయోగపడే సూచనలు కూడా ఆయన తీయబడ్డాయని సమకాలీన విశ్లేషకులు పేర్కొన్నారు.

ఈ డాక్టరేట్ పొందడం వల్ల తనపై ఉన్న సామాజిక బాధ్యత మరింత పెరిగిందని, సమాజ శ్రేయస్సు, ప్రత్యేకంగా కుటుంబం ఆధారంగా చేపట్టే స్వరాజ్యోపేత అభివృద్ధి కార్యక్రమాల్లో తన వంతుగా పని చేయనున్నట్లు సుధీర్ తెలిపారు. గ్రామస్థుల జీవనోపాధి మెరుగుదలకు, చేనేత పరిశ్రమకు పునరుజ్జీవనం కలిగించడానికి దిశానిర్దేశక మార్గాలను ప్రవేశ పెట్టే విధంగా స్థానికంగా, మండల స్థాయిలో పని చేయాలని ఆయన సంకల్పం చెప్పారు.

సుధీర్‌కి డాక్టరేట్ రావడం పట్ల ప్రొఫెసర్లు, ఉద్యమకారులు, విద్యార్థి సంఘాల నేతలు, కుటుంబసభ్యులు, గ్రామస్తులు విపులంగా హర్షం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని పండితుల నుండి ఎదురైన ప్రశంసలు, స్థానిక కమ్యూనిటీలో పొందిన అభినందనలు ఆయన శ్రమకు భాగస్వామ్యంగా నిలిచాయి. కొరిపల్లి గ్రామంలో ఉపాధ్యాయులు, వ్యాపారులు, యువత ప్రతినిధులు కలిసి స్వాగత సభ నిర్వహించి, సుభాకాంక్షలు తెలిపారు.

ఈ విజయంతో పాటు సుధీర్ కుమార్ అభ్యున్నత విద్యాసామర్థ్యాన్ని ప్రదర్శించిన విధంగా స్థానిక యువతకు మార్గదర్శకుడిగా నిలవనున్నారని గ్రామవ్యవస్థాపకులు ఉత్సాహంగా అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో తన పరిశోధనలో సూచించిన విధానాల అమలు కోసం ప్రభుత్వాలకి, స్వచ్ఛంద సంస్థలకు సంబంధాలు పెంచి ప్రాజెక్టులను అమలు చేయడానికి కూడా ప్రయత్నిస్తానని ప్రకటించేశారు.

# ఆటో ప్రయాణికుల భద్రత కోసం
# అభయ యాప్



### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 21**

మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో ఆటో ప్రయాణికుల భద్రతను బలపరిచే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లాలోని 1281 ఆటో వాహనాలకు “మై టాక్సీ సేఫ్ ” అనే అభయ యాప్‌కు సంబంధించిన క్యూ ఆర్ కోడ్ అమర్చడం పూర్తయింది. అలాగే ఆటో నడిపే వ్యక్తులను ఒక సంస్థతో అనుసంధానం చేసి, ప్రతి సంవత్సరం 350 రూపాయల ప్రీమియంతో ప్రమాదంలో మరణానికి ఒక లక్ష రూపాయల భీమా అందే విధంగా ఏర్పాటు చేశారు. ఈ భీమా పత్రాలు డ్రైవర్లకు అందజేశారు. ప్రయాణికులకు తక్షణ భద్రతా సమాచారం ఆటోలో అసురక్షిత పరిస్థితి ఎదురైనప్పుడు, ప్రయాణికులు ఆటోపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే%–%డ్రైవర్ ఫోటో,వ్యక్తిగత వివరాలు,వాహన సమాచారము తక్షణమే మొబైల్‌లో కనిపిస్తాయి. ఫోన్ నంబర్‌ని యాప్‌లో నమోదు చేసి “ప్రదేశాన్ని తెలుసుకోండి” అనే ఎంపికను ఎంచుకుంటే,అత్యవసర కాల్,అత్యవసర ఫిర్యాదు అనే రెండు ఎంపికలు కనిపిస్తాయి. లైవ్ స్థానం కమాండ్ కేంద్రానికి ప్రయాణికుడు అత్యవసర కాల్ లేదా ఫిర్యాదు పంపిన వెంటనే, వారి లైవ్ స్థానం కమాండ్ కేంద్రానికి చేరుతుంది. ఆటోలో ఎక్కిన క్షణం నుండి దిగే వరకు కమాండ్ కేంద్రం ద్వారా గమనిక కొనసాగుతుంది. సమీపంలోని పోలీసు సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు తీసుకుంటారు.

**అభయ యాప్ ముఖ్య ప్రయోజనాలు**

మహిళా ప్రయాణికులు ఆటో ఎక్కే ముందు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి డైరెక్టర్ వివరాలు చూసుకోవచ్చు.

ప్రయాణ సమయంలో ఏదైనా వస్తువులు మరిచిపోయినా,



యాప్ ద్వారా ఆటోను గుర్తించి తిరిగి పొందవచ్చు.

ఆ ఆటో డ్రైవర్ గతంలో ఏదైనా నేరంలో పాలుపంచుకున్నట్లైతే, స్కాన్ చేసిన వెంటనే “ఈ ఆటో సురక్షితం కాదు” అనే ఎరుపు సూచన కనిపిస్తుంది.

అసభ్య ప్రవర్తన, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి నడపడం, ఢీకొట్టి పారిపోవడం వంటి ఘటనలను కూడా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

ప్రయాణం పూర్తయ్యాక డ్రైవర్‌కు రేటింగ్ ఇవ్వడానికి కూడా అవకాశం ఉంది.

పోలీసులు ఆటో నడిపే వ్యక్తులు నియమాలు పాటిస్తూ, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, పట్టణ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, బయ్యారం సీఐ రవి కుమార్,, డోర్నకల్ సీఐ చంద్రమౌళి,ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్,ట్రాఫిక్ సిబ్బంది, అభయ యాప్ రూపకర్త అభిచరన్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికితీయడానికే చెకుముకి పోటీలు



### ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజలింగం

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 21**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, వారి ఆలోచనా శక్తి, సృజనాత్మకతను అభివృద్ధి చేయడం లక్ష్యంగా చెకుముకి టాలెంట్ టెస్ట్‌లను నిర్వహిస్తున్నట్లు పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజలింగం తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు.

ఈ పోటీల్లో చిట్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులు రవికీర్తన్, వర్షిత్, అశ్విత్‌లు, అలాగే రెసిడెన్షియల్ విభాగంలో కేజీబీవీ విద్యార్థులు ఉత్తీర్ణులై తదుపరి స్థాయికి ఎంపికయ్యారని జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు కొక్కుల శ్రీధర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెకుముకి పోటీలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడమే కాకుండా, భవిష్యత్ పోటీ పరీక్షలపై ఉన్న భయాన్ని తగ్గించే దిశగా సహకరిస్తాయని పేర్కొన్నారు. పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయగా, మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారు ఈనెల 28న జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి కవిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులకు ఆహ్వానం

### మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 21**

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల నుంచి ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, 2025–26 విద్యాసంవత్సరం స్కాలర్‌షిప్ కోసం అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యాశాఖాధికారి మాట్లాడుతూ, https://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత సంబంధిత ధ్రువపత్రాలువిద్యార్థుల ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ సర్టిఫికేట్, ఇటీవల తీసిన పాస్ ఫోటో, బ్యాంకు ఖాతా వివరాలుయావత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియలో ఏవైనా లోపాలు లేకుండా పాఠశాలల సహకారంతో విద్యార్థులు సమయానికి దరఖాస్తులు పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉద్దేశించిన ఈ స్కాలర్‌షిప్ వారి విద్యాభ్యాసానికి ఎంతగానో తోడ్పడుతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 21**





మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. పోచంపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమానికి మత్స్యకార సంఘం గ్రామ సొసైటీ అధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న ముదిరాజ్ నేతృత్వం వహించారు. పండుగ వాతావరణంలో జెండాను ఆవిష్కరించి దినోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

తదుపరి సభలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కనుకుంట్ల నరేష్ మాట్లాడుతూ, మత్స్యకారుల జీవనోపాధి, అభివృద్ధికి ప్రభుత్వం మరింత దృఢమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేపల పంపిణీ, సబ్సిడీ సదుపాయాలు, వాహనాల మంజూరు వంటి కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి నిరంతరం సహకరిస్తూ సంఘాలు మరింత బలపడాలని సూచించారు.

కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కనుకుంట్ల ఎల్లప్ప, కనుకుంట్ల వెంకన్న, నాగరాజ్, కొమ్ము నరసింహులు, కనుకుంట్ల ముత్తిలింగం, కనుకుంట్ల నారాయణ, నర్సయ్య తదితరులు పాల్గొని దినోత్సవాన్ని విజయవంతం చేశారు. గ్రామీణ మత్స్యకారులు పెద్ద సంఖ్యలో హాజరై సంబరాలు జరుపుకున్నారు.